

# మినీకథావీధి

## కిటుకు



రామారావ్‌కి మెయిన్ బజారులో పెద్ద బట్టల దుకాణం వుంది.

బిజినెస్‌లో లక్షలు సంపాదించాడు అయితే, తన దుకాణంలోకి వచ్చిన కష్టమర్లు కొందరు లాఘవంగా బట్టల్ని దొంగతనం చేస్తున్నారని తన మిత్రుల దగ్గర తరుచుగా వాపోతుండేవాడు రామారావ్.

అయితే ఈ మధ్య అలాగ వాపోవడం పూర్తిగా మానుకున్నాడు. రామారావ్‌లో వచ్చిన మార్పును గ్రహించిన 'మంచు' మిత్రుడు- మందుకొస్తున్న సంగర్భంలో.

"రేయ్ ! ఈమధ్య మి షాప్‌లో కష్టమర్స్ ఎవరూ బట్టలెత్తుకు పోవడం లేదేమిటి ?" అని అడిగాడు.

"ఊహూ(....." అన్నాడు.

"ఒక్క-సారిగా, అంతా బుద్ధిమంతులయి పోయారంటావ్ ?"

"అదేంకాదు. షాపులో యిదివరకటి సేల్స్ గర్ల్స్‌ను తీసేసి. కొత్త సేల్స్ గర్ల్స్‌ను మెల్లకన్నువున్న వాళ్ళను చూసి నియమించాను."

"ఎందుకు ?" ఆశ్చర్యంగా అడిగాడు మిత్రుడు

"మెల్లకన్ను వాళ్ళుండటంవలన- షాపుకొచ్చిన వాళ్ళెవరూ దొంగతనం చెయ్యడానికి సాహసించలేకపోతున్నారు ఎందుచేతనంటే, మెల్లకన్ను సేల్స్‌గర్ల్స్ ఎటువైపు చూస్తున్నారో తెల్సుకోలేక దొంగలు అయోమయంలో పడి చల్లగా జారుకొంటున్నారు"- వివరించాడు రామారావ్.

—కణింకోట ప్రభాకరదేవ్

## హామీ



రాజకీయ శిబిరం ముగిసింది.

రాజకీయాలను గురించి చెప్పడానికి ఒక అనుభవజ్ఞుడైన - నాయకుడు - చాలా దూరం నుంచి వచ్చి, శ్రమపడి అనేక విషయాలను బోధించాడు.

చివరి రోజున శిబిరం ముగిసిన రోజున క్యాంపుకు హాజరైన ఏభై మందిలోనుంచి నలుగుర్ని ఎన్నికచేసి ఆ నాయకుడు యిలా ప్రశ్నించాడు.

"నీ దగ్గర ఒక రొట్టెవున్నదనుకో! బిచ్చగాడువచ్చియాచిస్తేనువ్వేం చేస్తావు?"

"నేనా? నేను ఆ రొట్టెకాస్తా ఆ బిచ్చగాడి చేతిలో పెట్టేస్తాను!"

"ఓహో అలాగా!" అన్నాడు నాయకుడు!

"మరి నీ సంగతేమిటి?" అని రెండో అతన్ని ప్రశ్నించాడు.

"నేనండి? నేను సగం రొట్టె ఇచ్చేస్తాను!" అని సమాధానం చెప్పాడు.

"ఓహో! అలాగా!" అని మూడో అతన్ని పిలిచాడు.

"నేనండి? నేనసలు అతనికి రొట్టె ఇవ్వను" అని చెప్పాక నాయకుడు నాలుగో అతన్ని పిలిచి, "మరి నీ అభిప్రాయ మేమిటి?" అని ప్రశ్నించాడు.

చివరకు మిగిలిన ఆ నాలుగో అతను అత్యంత వినయ విధేయతలు వుట్టిపడేలా లేచి నిలబడి నవ్వుతూ యిలా అన్నాడు.

"నేను అతనికి రొట్టె సంపాయించి యివ్వగలనని హామీ ఇస్తాను"

ఆ నాయకుడు ఆ నాలుగోవ్యక్తి చెప్పిన సమాధానానికి సంతోషించి అతన్ని ఆప్యాయంగా కౌగలించుకున్నాడు.

—సునంద

## బొమ్మ

ఆ రోజు అతి ప్రయత్నంమీద సెలవు లభించింది రాముకు. క్రిక్కిరిసిన బస్సులో అవస్థ కోర్చుకుంటూ స్వగ్రామానికి బయలుదేరాడు. రాముకు కుమారి, సుధలు చెల్లెళ్ళు. వారిలో సుధ అందచందాలను చూసి అందరూ సినిమా తారలా వుంటుందని మెచ్చుకొనేవారు. యిపుడు సుధ కూడా పెద్దపిల్ల అయింది. కుమారికి పెళ్ళి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సుధ ఉజ్వలమైన భవితవ్యం గూర్చి వూహించుకుంటూ స్వగ్రామం చేరాడు రాము.

రామును ఆప్యాయంగా, ఆదరంగా పలకరించింది కుమారి. రాము కళ్ళు మాత్రం తన అందాల చెల్లెలు సుధ కోసం



వెతుకుతున్నాయి. ఇద్దరికీ కానుకలు తెచ్చాడు. అయితే సుధకుమాత్రం అందాల ప్లాసర్ ఆఫ్ పారిస్ బొమ్మ "వీనస్"ని బహుమతిగా తెచ్చాడు. ఎంతమంది చూపించమన్నా చూపించకుండా చెల్లెలు సుధకే ముందుగా చూపి ఆమె అభిమానాన్ని పొందాలని తహతహ లాడింద రాము హృదయం.

సుధ ఈమధ్య చాలా మారింది. అందరూ ఆమె నొక సౌందర్య రాశిగా పొగడడంతో అహం కిరీటమై ఆమె శిరస్సు నలంకరించింది ఇంట్లో వారిని లెక్క చెయ్యదు. ఏం చెప్పినా పెదవి విరుస్తుంది. ఏది చూసినా ఓస్! యింతేనా అంటుంది.

కుమారి అన్న రాము యిచ్చిన కృష్ణుడు బొమ్మను ఆప్యాయతగా హృదయానికి హత్తుకుంది. అన్నకు మనస్సులోనే ధన్య వాదాలు చెప్పుకొంది. ఆ బొమ్మ అద్దాల బీరువాలో పెట్టి రకరకాల కోణాలనుంచి చూస్తూ పరవశించిపోతోంది

రాము సుధకు తెచ్చిన వీనస్ బొమ్మని ఆ అలమారులో అందంగా ఎవరూ చూడకుండా పై అరలో దాచాడు. ఇంకా ప్యాకింగ్ విప్పలేదు. ఎన్నిసార్లు పిలిచినా సుధ పక్కింటి నుంచి రానేలేదు. కుమారి స్వయంగా అన్నరాక గూర్చి చెప్పింది. "ఓస్ అన్నయ్య మామూలు మనిషేగా. ఎప్పుడూ వచ్చేవాడేగా" అంటూ నొసలు చిట్లించింది.

"నీకు మంచి బహుమానం తెచ్చాడే సుధా! చూడు మరి!" అంది కుమారి.

"ఆ! నాకు తెలియని వింతలుంటాయా? సరేవస్తాను పద" అంది సుధ.

రాము మనస్సు పరిపరివిధాలుగా పరితపించింది. కొండంత ఆశతో ప్రేమతో తనపై అవ్యాజమయిన అనురాగాన్ని కురిపించే "కుమారి"కన్నా మిన్నగా సుధను అభిమానించేడు. అయితే పర్యవసానం అనుకున్నంత ఆశాజనకం కాలేదు.

సుధ రాగానే, మామూలుగా రాముని పల్కరించింది. బహుమతి చూపిస్తానంటూ గదిలోకి తీసుకువెళ్ళాడు రాము. కుమారి వాళ్ళమ్మ, సుధ స్నేహితురాళ్ళు ఆ వింత చూడాలని ఆశగా యెదురు చూస్తున్నారు.

రాము ఆప్యాయంగా ప్యాకెట్ విప్పాడు "తళతళ మెరిసే ప్లాసర్ ఆఫ్ పారిస్ వీనస్" బొమ్మని వొక్క క్షణకాలం పరికించిన సుధ నిర్లక్ష్యంగా "ఓస్ ఇంతేనా. మరో రెండేళ్ళుపోతే నా అందంముందు ఈ వీనస్ యెంత?" అంటూ ఒయ్యారంగా విసురుగా బొమ్మనుతాకి చటాలున అన్న రాముకేసి తిరిగింది. ఆ విసురుకు చేయి తగిలి బొమ్మ కాస్తా జారి క్రిందపడి ముక్కలయింది. అక్కడున్న వారంతా తెల్లబోయి చూశారు. రాము హృదయం ఎవరో ముక్కలు చేసినట్లుగా బాధపడింది. "రాతిబొమ్మలు అంతే" అనుకున్నాడు రాము.

— ఎమ్. సీతారామ్





# కేశవర్ధినిని

మీరు తలకు రాసుకొనే నూనెలో కలిపి ఉపయోగిస్తే అధికంగా మంచి గుణాన్ని పొందుతారు. మీ తల వెంద్రుకలు ఒత్తుగా రోజు రోజుకీ పొడుగ్గా పెరుగుతాయి.

దక్షిణ భారతదేశపు సాంప్రదాయిక కేశ సౌందర్య రహస్యమే కేశవర్ధిని. మీరు వాడుకొనే తలనూనెలో కేశవర్ధినిని కలిపి ప్రతి రోజూ తలకురాసి తల చర్మానికి అంటేటట్లు చేయండి. మీ తల వెంద్రుకలు ఊడిపోకుండా జేసి ఆరోగ్యవంతంగా అందంగా పెరిగించడానికి ఇదేమంచి మార్గము ఇప్పుడే కేశవర్ధినిని ఉపయోగించడం మొదలు పెట్టండి.

కేశవర్ధిని సాధారణ తల నూనెకాదు. దీన్ని కొబ్బరినూనె లోనో లేక మీరు వాడే ఇతర తల నూనెలోనో కలిపి వాడాలి.

కేశవర్ధిని ప్రోడక్ట్స్, ఆర్కాటు రోడ్డు, మద్రాసు-600 087

OBM 3837/2 TI